# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# సంఘమునకు ఇబ్బంది

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

BFC
PO Box 3
Winnipeg, MB R3C 2G1
Canada

©2015 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

దేవుని కుమారుడైన యేసు మరణమును జయించి తిరిగిలేచిన యాభై రోజుల తరువాత ఆయన శిష్యులమీదకు పరిశుద్ధాత్మ వచ్చాడు. తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ ముగ్గురు కలిసి ఎలా దేవుడు అవుతారో వారికి తెలియలేదు కాని పరిశుద్ధాత్మ దేవుడు తమతో ఉన్నందుకు వారు సంతోషించారు. యేసును గురించి ప్రకటించుటలో దేవుడు అద్భుత కార్యములు చేసి అపొస్తలులకు సహాయంచేశాడు.



యేసును విశ్వసించినవారందరూ తమకు కలిగిన వాటినన్నింటిని అక్కరలో ఉన్నవారికి పంచిపెట్టారు. అననీయ సప్పీరా అను ఇద్దరు భార్యాభర్తలు తమ పొలమును అమ్మి కొంత దాచుకొని కొంత తెచ్చి అమ్మినవెల అంతయు తాను అపొస్తలులకు యిస్తున్నట్లు నటించాడు.



పరిశుద్ధాత్ముని మోసగించుటకు సాతాను నీ
హృదయమును ఎందుకు ప్రేరేపించింది?
నీవు మనుష్యులతో కాదు దేవునితోనే
అబద్ధమాడావు అని పేతురు అననీయకు
చెప్పాడు. అననీయ ఈ మాటలు వినుచునే
పడి ప్రాణము విడిచాడు. అప్పుడు
పడుచువారు వానిని బట్టలతో చుట్టి
మోసికొనిపోయి
పాతిపెట్టారు.



కొంత సమయమైన తరువాత వాని భార్య అననీయ చనిపోయిన సంగతి తెలియకుండానే లోపలికి వచ్చింది. ఆమెకూడా పేతురుకు అబద్ధమును చెప్పింది. తానుకూడా వెంటనే క్రిందపడి చనిపోయింది. ఈ సంగతులు వినివవారందరికి గొప్పభయము కలిగింది.



పరిశుద్ధాత్మ దేవుడు
అపొస్తలుల ద్వారా
గొప్ప అద్భుతములను
చేశాడు. పేతురు
నీడ రోగులమీద
పడినప్పుడు
వారందరూ
స్వస్థతపొందారు.



అనేక మహాత్కార్యములు
జరుగుచుండగా
అనేకమంది
ప్రజలు యేసును
విశ్వసించారు.
ప్రధాన యాజకుడు
కోపముతో అపొస్తలులను
చెరసాలలో వేయించాడు.





కాని రాత్రి
సమయములోదేవదూత
చెరసాల తలుపులను
తెరచి అపొస్తలులను
విడిపించి వారిని బయటకు
తీసుకువచ్చి-మీరువెళ్లి
దేవాలయములో నిలబడి
ఈ జీవమును గూర్చిన
మాటలన్నియు ప్రజలతో చెప్పమని వారితో చెప్పాడు. వారు ఆమాట
విని తెల్లవారగానే దేవాలయములోనికి వెళ్లి బోధించారు. మరుసటి
దినమున చెరసాలలో అపొస్తలులు కనిపించలేదు.

వారిని కనుగొనినప్పుడు ప్రధాన యాజకుడు అపొస్తలులను తిట్టి- మీరు ఈ నామమును బట్టి బోధింపకూడదని మేము మీకు ఖండితముగా ఆజ్ఞాపించలేదా? అని చెప్పాడు. అందుకు పేతురును అపొస్తలులను "మనుష్యులకు కాదు మేము దేవునికే లోబడవలెను గదా!" అని జవాబిచ్చారు. ప్రధాన యాజకుడు అత్యాగ్రహముతో వీరిని చంపనుద్దేశించి అలాగు చేయుటకు ప్రజలకు భయపడి వారిని పిలిపించి కొట్టించి విడుదల చేశాడు. ఎన్ని యిబ్బందులు వచ్చినను అపొస్తలులు దేవునికి విధేయతచూపి యేసును గురించి ప్రకటించారు.



ఒక దినాన స్తెఫనును బంధించి మహాసభ ముందుకు తెచ్చారు. అతడు యేసును ఎంతో ప్రేమించాడు. యేసును గురించి ప్రకటించుటలో పరిశుద్ధాత్మ స్తెఫనుకు సహాయంచేశాడు. స్తెఫను ధర్మశాస్త్రముకు విరోధముగా మాట్లాడాడని కొందరు అబద్ధపు సాక్షులను పెట్టి స్తెఫనును యేసునందు విశ్వాసముంచినందుకు రాళ్లతో కొట్టి చంపారు.



తాను చనిపోకముందు స్తెఫను పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై ఆకాశమువైపు తేరిచూచి, దేవుని మహిమను యేసు దేవుని కుడి పార్శ్వమందు నిలిచియుండుటను చూచాడు. యేసు ప్రభువా, నా ఆత్మను చేర్చుకొనుమని స్తెఫను పలుకుచుండగా వారు అతనిని రాళ్లతో కొట్టారు. యేసు సిలువపై తన శత్రువులను క్షమించమని ప్రార్థించినరీతిగా చనిపోతూ కూడ స్తెఫను తనను చంపినవారిని క్షమించమని దేవునికి ప్రార్థించాడు.



స్తెఫను మరణం తరువాత గొప్ప హింస చెలరేగింది. సౌలు అను యౌవనస్తుడు స్తెఫనును చంపినవారికి సహాయం చేశాడు. అతడు అనేకమంది క్రైస్తవులను పట్టుకొని బంధించి చెరసాలలో వేయించాడు. అనేకమంది క్రైస్తవులు తమ యిళ్లను వదిలిపెట్టి యూదయ సమరయ దేశములకు పారిపోగా అపొస్తలులు మాత్రమే యెరూషలేములో నిలిచారు.



శత్రువులు తమను చంపుచుండినను చెదరిపోయినవారందరు వారు వెళ్లిన ప్రతిచోట యేసును గూర్చి ప్రకటించారు. పరిశుద్ధాత్మ దేవుడు వారి జీవితములలో పనిచేసినందున హింసలు వారిని యేసును వెంబడించకుండ అడ్డుకోలేకపోయాయి.



సంఘమునకు ఇబ్బంది

ఈ కథను మనము బైబిలులో

అపొస్తలుల కార్యములు **5-7** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.